సామాన్యుడి ఆయుధం
# తెలంగాణ ప్రభ
గురువారం, మే 16, 2024
డిజిటల్

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- తెలంగాణ ఏర్పడి పదేళ్లు పూర్తి
- రెండు రాష్ట్రాల మధ్య అపరిష్కృతంగా ఉన్న అంశాలపై చర్చ
- ధాన్యం కొనుగోళ్లు సాఫీగా జరిగేలా చర్యలు తీసుకోవాలి
- 18న కేబినేట్‌సమావేశం

2 లో

తెలంగాణ ప్రభ, హైదరాబాద్ : జూన్ 2వ తేదీ నాటికి తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పదేండ్లు పూర్తవుతున్న నేపథ్యంలో పునర్విభజనకు సంబంధించి రెండు రాష్ట్రాల మధ్య అపరిష్కృతంగా ఉన్న అంశాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి కేంద్రీకరించారు. రాష్ట్రంలో లోక్ సభ పోలింగ్ ముగియడంతో సీఎం పాలనపై దృష్టి సారించారు. ధాన్యం కొనుగోలు, వ్యవసాయం, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై బుధవారం సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షకు మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు.



## జూన్ 2తరువాత
# ఏపీ భవనాలు స్వాధీనం

రిపోర్టర్లు కావలెను

సమాజంపై అవగాహన, బాధ్యత కలిగి నిజాన్ని నిర్భయంగా రాయగలిగి, మంచికోసం పని చేయగలననే నమ్మకం ఉన్న ప్రతి ఒక్క రిపోర్టర్‌కి 'తెలంగాణ ప్రభ డిజిటల్ పత్రిక' ఆహ్వానం పలుకుతుంది. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యం.. కొత్త వారికి అవకాశం కల్పిస్తున్నది.

కరీంనగర్, జగిత్యాల పెద్దపల్లి, నిజామాబాద్ జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు, నియోజక వర్గాల వారీగా ఆర్సీలు కావలెను

మెదక్ ఉమ్మడి జిల్లా..
ఆందోల్, గజ్వేల్, జహీరాబాద్, దుబ్బాక, నర్సాపూర్, నారాయణ్‌ఖేడ్, పటాన్‌చెరు, మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట నియోజకవర్గాలకు ఆర్సీలు కావలెను

ఆసక్తి కలిగిన వారు సంప్రదించండి
సెల్: 99854 44342

## కాంగ్రెస్ అప్పులెందుకు చేస్తోంది

4 లో

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

- ప్రభుత్వం రైతులను విస్మరించింది
- ధాన్యం కొనుగోళ్లపై దృష్టి పెట్టాలి



- ఓట్లు డబ్బాలో పడంగనే కాంగ్రెస్ మాట మార్చింది
- రాష్ట్ర ప్రభుత్వానికి రైతులు గోస తగులుద్ది

# నేడు రాష్ట్రవ్యాప్త నిరసన

**బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పిలుపు**

3 లో

అన్నదాతలకు గులాబీ పార్టీ మద్దతు

వడ్లకు రూ.500 బోనస్ ఇస్తామని చెప్పి కాంగ్రెస్ సర్కారు మోసం

తడిచిన ధాన్యానికి మద్దతు ధర కల్పించాలి



## లక్ష్మికి ఘన సన్మానం

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** కోటగిరి మండల కేంద్రంలోని పోల రాఘవేంద్ర దీప్తి మెమోరియల్ నూతన లయన్స్ భవన ప్రారంభానికి ముఖ్య అతిథులుగా హాజరైన లయన్స్ 320డి జిల్లా గవర్నర్ వేమూరి లక్ష్మి కి మాజీ సర్పంచ్ హంగర్గ స్వరూప గంగాధర్ శాలువాతో సన్మానించి పూల బొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం సందర్భంగా స్వరూప మాట్లాడుతూ మండల కేంద్రంలోని పేద ప్రజల కోసం ఉచితంగా సేవలు అందించేదుకు భవనం ఏర్పాటు చేసి ఉచితంగా కంటి పరీక్షలు చేసుకునేందకు గ్రామ ప్రజలకు సౌకర్యాలు కల్పించినందుకు ప్రత్యేక కృతజ్ఞత ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.

## నేడే మండల సాధారణ సర్వసభ్య సమావేశం

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** కోటగిరి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మే నెల 16న గురువారం 11 గంటలకు ఎంపీపీ వల్లేపల్లి సునీత శ్రీనివాస్ రావు అధ్యక్షతన మండల సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించబడుతుందని మండల అభివృద్ధి అధికారి కేఆర్ మనోహర్ రెడ్డి తెలిపారు. ఈ సమావేశానికి జడ్పిటిసి ఎంపీటీసీలు జిల్లా కోప్షన్ మెంబర్ మండల కోప్షన్ నెంబర్ మండల ప్రత్యేక అధికారులు హాజరుకావాలని ఆయన కోరారు.




## మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు

### ఎస్సై డి. సుధాకర్

**తెలంగాణ ప్రభ, (తంగళ్ళపల్లి) :** మద్యం సేవించి వాహనాలు నడిపితె కఠిన చర్యలు తప్పవని తంగళ్లపల్లి ఎస్సె డి.సుధాకర్ హెచ్చరించారు. బుధ వారం సాయత్రం తంగళ్లపల్లి సిరిసిల్ల రోడ్డులో వాహనాల తనిఖీలు చేపట్టగా మద్యం సేవించి వా హనాలు నడిపిన ఆరుగురు వ్యక్తులపై కేసు నమో దు చేశారు. సిరిసిల్లకి చెందిన ఫాకిర మహమ్మద్, సతీష్, హుస్సేన్, రాము, రామకృష్ణ ఇబ్రహీం పూ ర్‌కి చెందిన భిక్షపతిపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. తనిఖీల్లో ఏఎస్ఐ చంద్రమౌళి, కానిస్టేబుల్‌లు నరేందర్, సంపత్, రామ్మోహన్, శ్రీనివాస్, పాల్గొన్నారు.

# జూన్ 2తరువాత ఏపీ భవనాలు స్వాధీనం

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- తెలంగాణ ఏర్పడి పదేళ్లు పూర్తి
- రెండు రాష్ట్రాల మధ్య అపరిష్కృతంగా ఉన్న అంశాలపై చర్చ
- ధాన్యం కొనుగోళ్లు సాఫీగా జరిగేలా చర్యలు తీసుకోవాలి
- 18న కేబినేట్‌సమావేశం



**తెలంగాణ ప్రభ, హైదరాబాద్ :** జూన్ 2వ తేదీ నాటికి తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పదేండ్లు పూర్తవుతున్న నేపథ్యంలో పునర్విభజనకు సంబంధించి రెండు రాష్ట్రాల మధ్య అపరిష్కృతంగా ఉన్న అంశాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి కేంద్రీకరించారు. రాష్ట్రంలో లోక్ సభ పోలింగ్ ముగియడంతో సీఎం పాలనపై దృష్టి సారించారు. ధాన్యం కొనుగోలు, వ్యవసాయం, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై బుధవారం సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షకు మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా ధాన్యం కొనుగోళ్లు జరుగుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోళ్లు సాఫీగా జరిగేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వానాకాలంలో పంటల సాగు అంశంతో పాటు సాగునీటి రంగంలో ఇటీవల చోటు చేసుకున్న తాజా పరిణామాలపై అధికారులతో ముఖ్యమంత్రి చర్చించారు.

### అపరిష్కృతంగా ఉన్న అంశాలపై దృష్టిపెట్టాలి

జూన్ 2వ తేదీ నాటికి తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పదేండ్లు పూర్తవుతున్న నేపథ్యంలో పునర్విభజనకు సంబంధించి రెండు రాష్ట్రాల మధ్య అపరిష్కృతంగా ఉన్న అంశాలపై ముఖ్యమంత్రి దృష్టి కేంద్రీకరించారు. రాష్ట్ర విభజన అనంతరం ఉద్యోగుల కేటాయింపు మొదలు ఆస్తులు, అప్పుల పంపిణీకి సంబంధించిన పెండింగ్ అంశాలన్నింటిపై నివేదిక తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. షెడ్యూలు 9, షెడ్యూలు 10లో ఉన్న సంస్థలు, కార్పొరేషన్లకు సంబంధించిన పంపిణీ ఇంకా పూర్తి కాలేదన్నారు. పలు అంశాలపై రెండు రాష్ట్రాల మధ్య ఏకాభిప్రాయం కుదరలేదని చెప్పారు. విద్యుత్‌సంస్థల బకాయిలు ఇంకా తేలలేదన్నారు. ఈ నేపథ్యంలో ఇప్పటి వరకు చేసిన ప్రయత్నాలను ముఖ్యమంత్రి అధికారులను అడిగి తెలుసుకున్నారు. తదుపరి చేపట్టాల్సిన కార్యాచరణపై చర్చించారు. రెండు రాష్ట్రాలు సామరస్యంగా పరిష్కరించుకునేందుకు వీలున్న ఉద్యోగుల బదిలీల వంటి అంశాలు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రెండు రాష్ట్రాల మధ్య సయోధ్య కుదిరిన వాటిని పరిష్కరించుకోవాలన్నారు. పీటముడి పడిన అంశాలపై తెలంగాణ ప్రయోజనాలను కాపాడేలా తదుపరి కార్యాచరణ చేపట్టాలని ముఖ్యమంత్రి అధికారులను అప్రమత్తం చేశారు.

### భవనాలను ఆధీనంలోకి తీసుకోవాలి

తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటై పదేండ్లు పూర్తవనుండడంతో పునర్విభజన చట్టం ప్రకారం ఉమ్మడి రాజధానిగా ఉన్న హైదరాబాద్ కేవలం తెలంగాణ రాష్ట్ర రాజధానిగా మారనుందన్నారు. ఈ పదేండ్ల కాలానికి ఏపీకి కేటాయించిన లేక్ వ్యూ గెస్ట్ హౌజ్ వంటి భవనాలను జూన్ 2 తర్వాత రాష్ట్ర అధీనంలోకి తీసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. పునర్విభజన చట్ట ప్రకారం పెండింగ్‌లో ఉన్న అంశాలు, ఇప్పటి వరకు రెండు రాష్ట్రాల మధ్య ఏకాభిప్రాయంతో పంపిణీ చేసుకున్న వివరాలపై సమగ్రమైన నివేదికను తయారు చేయాలని సీఎం ఆదేశించారు.

### 18న కేబినేట్‌సమావేశం

ఈ నెల 18వ తేదీన శనివారం రాష్ట్ర కేబినేట్ సమావేశం ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. అందులో రాష్ట్ర పునర్విభజన చట్టంలో పెండింగ్‌లో ఉన్న అంశాలు, పీతో పీటముడిగా ఉన్న అంశాలను చర్చించనున్నారు.

# లయన్స్ క్లబ్ భవనం ప్రారంభం

**ముఖ్య అతిథిగా హాజరైన లయన్స్ జిల్లా గవర్నర్ వేమూరి లక్ష్మి**

**తెలంగాణ ప్రభ, (కోటగిరి) :** కోటగిరి మండల కేంద్రంలోని లయన్స్ క్లబ్ నూతన భవనాన్ని లయన్స్ జిల్లా 320డి. గవర్నర్ వేమూరి లక్ష్మి ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ.... లయన్స్ క్లబ్ ఆఫ్ కోటగిరి కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ప్రతి బుధవారం గ్రామస్తులకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించబడతాయని ఆమె పేర్కొన్నారు. లయన్స్ క్లబ్ ద్వారా మరింత సేవలు అందిస్తూ లయన్స్ ఆసుపత్రి అభివృద్ధి పరుస్తామని అన్నారు. మండల కేంద్రంలోని వివిధ గ్రామాల ప్రజలు లయన్స్ కంటి ఆసుపత్రికి వచ్చి ఉచితంగా కంటి పరీక్షలు చేసుకొవాలని సూచించారు. పోల విట్టల్ సెట్ మాట్లాడుతూ.. సమాజంలో ప్రతి వ్యక్తికి దేవాలయాలు విద్య వైద్యం ముఖ్యమని అన్నారు. వాటికి దృష్టిలో పెట్టుకొని కుమారుడు కోడలు రాఘవేంద్ర దీప్తి జ్ఞాపకార్థం కోసం సేవా కార్యక్రమాలను చేపట్టటం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో పోల విట్ఠల్ లయన్స్ బసవేశ్వర రావు కొడాలి కిషోర్ గంగాధర్ గౌడ్ వై శ్రీనివాస్ జస్టి శివ నాగేశ్వరరావు లయన్స్ క్లబ్ ఆఫ్ కోటగిరి అధ్యక్షులు గోగినేని హనుమంతరావు జానకి రామ్ అనిల్ కుమార్ అశ్విని సెట్ తెల్ల రవికుమార్ హనుమంతరావు పటేల్ నర్సయ్య, మాజీ సర్పంచులు పత్తి లక్ష్మణ్ స్వరూప గంగాధర్ సహకార సంఘం అధ్యక్షులు కూచిసిద్దు గ్రామస్తులు పాల్గొన్నారు.






# నేడు రాష్ట్రవ్యాప్త నిరసన

- బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పిలుపు
- రైతులకు గులాబీ పార్టీ మద్దతు
- వడ్లకు రూ.500 బోనస్ ఇస్తామని చెప్పి కాంగ్రెస్ సర్కారు మోసం
- తడిచిన ధాన్యానికి మద్దతు ధర కల్పించాలి
- ఓట్లు డబ్బాలో పడంగనే కాంగ్రెస్ మాట మార్చింది
- రాష్ట్ర ప్రభుత్వానికి రైతులు గోస తగులుద్ధి



**తెలంగాణ ప్రభ, హైదరాబాద్ :** రాష్ట్ర రైతాంగాన్ని మరోసారి మోసం చేసిన రాష్ట్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక చర్యలకు నిరసనగా.. గురువారం రాష్ట్ర వ్యాప్తంగా నియోజక వర్గ కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టాలని పార్టీ కార్యకర్తలకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పిలుపునిచ్చారు. పార్లమెంట్ ఎన్నికలు ముగిసిన తెల్లారే వరి ధాన్యానికి క్వింటాల్‌కు రూ.500 బోనస్ చెల్లిస్తానని ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి.. ఇప్పుడు సన్న వడ్లకు మాత్రమే బోనస్ ఇస్తామనడం రాష్ట్ర రైతాంగాన్ని మరోసారి మోసం చేయడమేనని కేసీఆర్ దుయ్యబట్టారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ..“రాష్ట్రంలో 90 శాతం రైతులు దొడ్డు వడ్లనే పండిస్తారన్నారు. ఈ విషయం తెలిసి కూడా రాష్ట్ర ప్రభుత్వం ఇట్లా ఎట్లా ప్రకటిస్తది.?” అని ఆగ్రహం వ్యక్తం చేశారు. సన్నవడ్లకు మాత్రమే బోనస్ ఇస్తామనడం ద్వారా తెలంగాణ రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి వంచించిందన్నారు. ఓట్లు డబ్బాలో పడంగనే కాంగ్రెస్ వాళ్లకు రైతుల అవసరం తీరిందని మండిపడ్డారు. అందుకే నాలిక మల్లేసి ఎప్పటి మాదిరిగానే నయవంచనకు పూనుకున్నారని తీవ్రస్థాయిలో విరుచుపడ్డారు. ఇదే సన్న వడ్లకు మాత్రమే అనే మాట ఎన్నికలకు ముందు గనుక చెప్పి ఉంటే కాంగ్రెస్ పార్టీని రైతులు తుక్కు తుక్కు చేసేవాళ్లన్నారు. ఇప్పటికీ ప్రజలు ఆగ్రహంతోనే ఉన్నారన్నారు. రైతుబంధు ఇయ్యక, రైతు భరోసా ఇవ్వకుండా రైతాంగాన్ని అన్ని రకాలుగా కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తున్నదని దుయ్యబట్టారు. ఈ కారణంగానే రైతాంగ హక్కులను హామీలను సాధించేందుకే బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా నిరసన చేపట్టిందని కేసీఆర్ స్పష్టం చేశారు. ఇప్పటికీ కొనుగోలు కేంద్రాల్లో వడ్లను కొనడానికి నిర్లక్ష్యం వహిస్తూ రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం ఏడిపిస్తూ గోస పుచ్చుకుంటున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర రైతాంగానికి భరోసా కల్పించే దిశగా నిరసన కార్యక్రమాలతో పాటు ప్రతిరోజూ వడ్ల కల్లాలకాడికి బీఆర్ఎస్ శ్రేణులు పోవాలన్నారు. రైతులకు అండగా నిలవాలని కేసీఆర్ పిలుపునిచ్చారు. రైతుల హక్కులను కాపాడేందుకు వారికి అండగా నిలిచేందుకు బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని పునరుద్ఘాటించారు. దీంతో బీఆర్ఎస్ గురువారం వ్యాప్తంగా నిరసనలు చేయనుంది.

## రైతులకు అందుబాటులో పత్తివిత్తనాలు

### మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**తెలంగాణ ప్రభ, హైదరాబాద్ :** ఈ ఏడాది ఖరీఫ్ లో ఏలాంటి కొరత లేకుండా రైతులకు అందుబాటులో పత్తి విత్తనాలను ఉంచాలని రైతులను వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ఆదేశించారు. రాష్ట్రంలో దాదాపు 60.53 లక్షల హెక్టార్లలో ప్రత్తి సాగు కాగలదని వ్యవసాయశాఖ అంచనా వేయగా, దానికి సరిపడా బోల్ గార్డ్ II (బీజీII) పత్తి విత్తనాలను మే చివరి నాటికి రైతులకు అందుబాటులో ఉంచే ఏర్పాటు చేసుకోవల్సిందిగా అధికారులకు ఆయన సూచించారు. 2021లో 60.53 లక్షలు ఉన్న ప్రత్తి విస్తీర్ణము క్రమముగా తగ్గుతూ 2023లో 45.17 లక్షలకు వచ్చిందనీ, అయినప్పటికీ ప్రపంచ మార్కెట్లో ప్రత్తికి పెరుగుతున్న డిమాండ్ దృష్ట్యా ఈసారి విస్తీర్ణము పెరిగే అవకాశముందని దానికి తగ్గట్లు బీజీ II విత్తనాలను అందుబాటులో ఉంచాల్సిందిగా మంత్రి ఆదేశించారు. గతేడాది 90 లక్షల ప్యాకెట్లు అమ్ముడు పోగా, ఈసారి 120 లక్షల ప్యాకెట్లను మార్కెట్లో అందుబాటులో ఉంచడం జరుగుతుందని అన్నారు.



ఇప్పటికే రెండు దఫాలు సంబంధిత అధికారులు, విత్తన కంపెనీలతో సమావేశం జరిపి స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. కేంద్రప్రభుత్వం ఈసారి బోల్ గార్డ్ II (బీజీII) ప్రత్తి విత్తన ప్యాకెట్ గరిష్ట ధరను రూ. 864.00 గా నిర్ణయించిదని, ఏ ఒక్క డీలరైనా, అంతకంటే ఎక్కువధరకు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి తుమ్మ ల హెచ్చరించారు. అలాగే విత్తన సరఫరాలో ఇబ్బందులు సృష్టిస్తే ఏ కంపెనీని ఉపేక్షించబోమని, రైతుల ప్రయోజనాలకు భంగం కల్గించే ఏ చర్యను ఈ ప్రభుత్వం సహించబోదని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జిల్లాల వారీగా తనిఖీ బృందాలు ఏర్పాటు చేసుకొని, ఎప్పటికప్పుడు అమ్మకాలను పర్యవేక్షిస్తూ నకిలీ విత్తనాలకు అడ్డుకట్ట వేయాల్సిందిగా అధికారులను మంత్రి ఆదేశించారు.



## కొనసాగుతున్న ఉచిత శిక్షణ తరగతులు

**తెలంగాణ ప్రభ (ఇల్లంతకుంట) :** ఇల్లంతకుంట స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఈ నెల 5 నుండి ప్రారంభం అయిన ఉచిత శిక్షణ తరగతులు కొనసాగుతున్నాయి. స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో విజవంతంగా 11 వ రోజు శిక్షణ తరగతులు కొనసాగుతున్నాయని స్పోర్ట్స్ క్లబ్ నిర్వాహకుడు మామిడి రాజు తెలిపారు.



## రిగ్గింగ్ చేసి గెలిస్తే.. అదీ ఓ గెలుపేనా?

### బీజేపీ ఎంపీ అభ్యర్థి మాధవీలత

**తెలంగాణ ప్రభ, హైదరాబాద్ :** పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా హైదరాబాద్ లోక్ సభ స్థానంలో ఎంఐఎం నేతలు రిగ్గింగ్ కు పాల్పడ్డారని బీజేపీ ఎంపీ అభ్యర్థి మాధవీలత ఆరోపించారు. రిగ్గింగ్ చేసి గెలిచే గెలుపు కూడా ఓ గెలుపేనా అని ఆమె విమర్శించారు. బుధవారం మీడియాతో మాధవీలత మాట్లాడారు.. పదహారేళ్ళ బాలిక రెండుసార్లు ఓటు వేయడానికి వచ్చి దొరికపోయిందని, అయితే ఆ బాలికపై కేసు నమోదు చేయకుండా తల్లిదండ్రులకు అప్పగించానని ఆమె చెప్పారు. రిగ్గింగ్ ఆపడానికి వెళ్ళిన తనపై కొందరు వ్యక్తులు దాడికి యత్నించారని, ఇంత జరుగుతున్న పోలీసులు మాత్రం స్పందించలేదని ఆమె ఆరోపించారు. హైదరాబాద్ పాతబస్తీలో 144 సెక్షన్ ఉండదా ? అని ఆమె ప్రశ్నించారు. ఎంఐఎం నేతల రిగ్గింగ్ వ్యవహారంపై సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేశామని, అవసరమైతే రీపోలింగ్ పెట్టించడానికి ఎంత దూరమైనా వెళ్ళడానికి తాను సిద్ధంగా ఉన్నట్లు ఆమె తెలిపారు. ఇదిలావుండగా, తమ పార్టీ ఆదేశాల మేరకు ముంబాయిలో ఎన్నికల ప్రచారంలో పాల్గొనడానికి వెళ్తున్నట్లు మాధవీలత వెల్లడించారు.



## అంగన్‌వాడీ టీచర్ హత్య

**తెలంగాణ ప్రభ, ములుగు :** ములుగు జిల్లా తాడ్వాయి మండల పరిధిలో అంగన్‌వాడీ టీచర్ దారుణ హత్యకు గురైంది. మండలంలోని కాటాపురం గ్రామానికి చెందిన సుజాత అంగన్‌వాడీ టీచర్ విధులు నిర్వర్తిస్తోంది. ఈ క్రమంలో బుధవారం ఉదయం తాడ్వాయి సమీపంలో అటవీ ప్రాంతంలో సుజాత మృతదేహం కనిపించగా కూలీలు పోలీసులకు సమాచారం అందజేశారు. సుజాత మెడకు గట్టిగా స్కార్ఫ్‌తో చుట్టి ఉరేసినట్లు కనిపిస్తోంది. ఆమె ఒంటిపై ఉన్న 4 తులాల బంగారం, సెల్‌ఫోన్ దుండగులు ఎత్తుకెళ్లినట్లు పోలీసులు గుర్తించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.




## ఇదే నా ప్రేమ పెంచడం అంటే..?

### రాహుల్‌కు కేటీఆర్ ట్వీట్..

**తెలంగాణ ప్రభ, హైదరాబాద్ :** అచ్చంపేటలో బీఆర్ఎస్ నేతలపై దాడి ఘటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. 'రాహుల్ జీ,.. ప్రేమను పెంచుకోవడం అంటే ఇదేనా?'' అని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీని ప్రశ్నించారు. ఈ మేరకు కేటీఆర్ తన అధికారిక 'ఎక్స్' ఖాతాలో ఓ పోస్ట్ పెట్టారు. ఆ పోస్ట్‌కు బీఆర్ఎస్ నేతలపై కాంగ్రెస్ శ్రేణులు దాడి చేసిన ఘటనకు సంబంధించి బీఆర్ఎస్ నాగర్‌కర్నూల్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ పోస్ట్ చేసిన వీడియోను కేటీఆర్ జత చేశారు.

అధికార దుర్వినియోగం చేస్తూ ప్రత్యర్థులపై కాంగ్రెస్ నేతలు దాడులు చేస్తున్నారని కేటీఆర్ విమర్శించారు. ఈ దాడులు, దౌర్జన్యాల్లో పోలీసులు కూడా ఉండడం సిగ్గుచేటని కేటీఆర్ దుయ్యబట్టారు. దాడికి పాల్పడిన గుండాలు, ప్రేక్షకపాత్ర వహించిన పోలీసులపై చర్యలు తీసుకోకపోతే మానవ హక్కుల కమిషన్‌ను ఆశ్రయిస్తామని తెలంగాణ డీజీపీని ట్యాగ్ చేశారు. తప్పకుండా న్యాయాన్ని గెలిపించుకుంటామని తెలిపారు. ఇంట్లోకి వెళ్లి ఇలా దాడి చేయడం కరెక్ట్ కాదని అన్నారు. ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు.






# కాంగ్రెస్ అప్పులెందుకు చేస్తోంది?

- ప్రభుత్వం రైతులను విస్మరించింది
- ధాన్యం కొనుగోళ్లపై దృష్టి పెట్టాలి
- తడిసిన ధాన్యం కొనుగోలు చేయాలి
- క్వింటాల్ బోనస్.. రుణమాఫీ అయ్యేంత వరకు ఉద్యమం
- ఏడు నెలల్లో రెండు లక్షలు ఉద్యోగాలివ్వాలి

## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**తెలంగాణ ప్రభ, హైదరాబాద్ :** అప్పు అనేదే తప్పు.. అన్నట్లు ప్రచారం చేసిన కాంగ్రెస్ సన్నాసులు ఇప్పుడు అప్పులు ఎందుకు చేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ తీవ్రస్థాయిలో విరుచుపడ్డారు. బుధవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను విస్మరించిందన్నారు. రైతులు కష్టాల కడగండ్లలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అన్నదాతలు దైనియమైన పరిస్థితుల్లో ఉన్నారన్నారు. అయినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ధాన్యం కొనుగోలు స్తంభించిపోయాయని చెప్పారు. పర్యవేక్షించే వ్యవస్థ లేదని మండిపడ్డారు. కామారెడ్డిలో రైతులు రోడ్లు ఎక్కరని తెలిపారు. హమాలీలా కొరత ఉందన్నారు. ఎన్నికలు ముగిశాయి కాబట్టి ఇప్పటికైనా ధాన్యం కొనుగోలు మీద దృష్టి పెట్టాలని సూచించారు. తరుగు లేకుండా రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఒక్క దగ్గర కాదు చాలా చోట్ల ఇదే పరిస్థితి అన్నారు. రైతులు ఆందోళనలో ధర్నాలు చేస్తున్నారని తెలిపారు.

ఇరువై ఐదు, ముప్పై రోజులుగా కేంద్రాలకు ధాన్యం తీసుకు వచ్చిన కొనుగోలు చేయడం లేదన్నారు. తడిసిన ధాన్యం, తరుగు లేకుండా ఎఫ్‌సీఐ ద్వారా ప్రభుత్వం కొనుగోలు చేయాలన్నారు. ప్రభుత్వం దిగి వచ్చేంత వరకు.. క్వింటాల్‌కి బోనస్.. రుణమాఫీ అయ్యేంత వరకు మేము రైతుల వెంట ఉంటామని స్పష్టం చేశారు. అవసరం అయితే రైతుల కోసం ధర్నాలు, దీక్షలు నిర్వహిస్తామని తేల్చిచెప్పారు. రోడ్ల మీదకు వస్తామని హెచ్చరించారు. ఖమ్మం, వరంగల్, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీలలో గత 4 ఎన్నికల్లో టీఆర్ఎస్ గెలిచిందన్నారు. ఆ జిల్లాల పట్టభద్రులు గెలిపిస్తారని నమ్ముతున్నామని తెలిపారు. విద్యావంతుడు, ఉత్సాహవంతుడు రాకేశ్‌రెడ్డినీ కేసీఆర్ బరిలో నిలిపారన్నారు. ఓటర్లకు మా విజ్ఞప్తి.. కాంగ్రెస్ మోసపూరిత హామీలు విన్నారు.. ఐదు నెలల పాలన లో ఎలా దగా చేశారో చూశారన్నారు. మెగా డీఎస్సీ, జాబ్ క్యాలెండర్ అన్నారు ఏ మాట నిలబెట్టుకోలేదన్నారు. టెట్ కోసం గతంలో రూ.400 ఫీజు ఉంటే.. ఐదు రెట్లు పెంచి రూ.2వేలు చేశారన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలు.. వసతుల కోసం నిబద్ధతతో పని చేసింది బీఆర్ఎస్ ప్రభుత్వం అన్నారు. ఐదు నెలలు కాంగ్రెస్ ఎలా మోసం చేసిందో చూశారన్నారు.

సీఎం ముప్పై వేల ఉద్యోగాలు ఇచ్చామని చెబుతున్నారని, నవ్వాలో ఏడవాలో అర్థం కావడం లేదని ఎద్దేవా చేశారు. ఈ ప్రభుత్వానికి ఐదు నెలల కాలపరిమితి ముగిసిందన్నారు. మరో ఏడు నెలల కాలంలో రెండు లక్షల ఉద్యోగాలు ఎలా ఇస్తారు? అని ప్రశ్నించారు. చిల్లర రాజకీయాల కోసం రేవంత్ రెడ్డి రాజకీయాలు చేస్తున్నాడన్నారు. కేసీఆర్ సమర్థవంతంగా ప్రభుత్వాన్ని నడిపారన్నారు. రేవంత్‌రెడ్డి ముఖం బాగోలేక అద్దం పగలగొట్టుకున్నాట్లు ఉందన్నారు. నిన్న నారాయణ ఖేడ్ లో టీచర్ లా మీద పోలీసులు లాఠీ చార్జి చేస్తున్నారని తెలిపారు. వారు ఎన్నికల్లో పాల్గొన్నందుకు తగిన వేతనం ఇవ్వాలని అడగడం తప్పా? అని ప్రశ్నించారు. ప్రభుత్వం... మూడు లక్షల 89 వేల కోట్లు మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం అప్పు అని ఫెఆర్ బీఎం చెప్పిందన్నారు. రూ.7లక్షల కోట్లు అని కాంగ్రెస్ ప్రచారం చేసిందన్నారు.

# యువకుడి హత్య

**తెలంగాణ ప్రభ, హైదరాబాద్ :** రక్తపు మడుగులో అనుమానాస్పదంగా యువకుడు మృతి చెందిన ఘటన బోరబండ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. కార్మిక నగర్ ప్రధాన రహదారి పక్కన ఉన్న నిమ్స్ మైదానంలో బుధవారం రక్తపు మడుగులో అనుమానాస్పదంగా శరీరం అంతా కత్తి పోట్లతో కూడిన యువకుడి మృతదేహం లభ్యమైంది. స్థానికుల సమాచారం మేరకు ఘటనా స్థలానికి చేరుకున్న క్లూస్ టీమ్, బోరబండ ఇన్‌స్పెక్టర్‌వీరశేఖర, ఏసీపీ వెంకటరమణ ఘటన స్థలాన్ని పరిశీలించారు. మృతుడి చేతిలో సెల్ ఫోన్ ఉన్నట్లు గుర్తించారు. ఈ హత్యకు సంబంధించి పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.



# యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌లో ట్రయల్ రన్ విజయవంతం

**తెలంగాణ ప్రభ, యాదాద్రి :** యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ లో అధికారులు రెండు యూనిట్లకు విజయవంతంగా ట్రయల్ రన్ నిర్వహించారు. దామరచర్ల మండలం వీర్లపాలెం గ్రామంలో యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ లో ఉన్న రెండు యూనిట్లకు సంబంధించిన యాక్సిలరీ బాయిలర్లను అధికారులు లైట్ అప్ చేశారు. దీంతో యాదాద్రి ప్లాంట్ పవర్ జనరేషన్‌లో చారిత్రక ఘట్టం మొదలయింది. దశలవారీగా పవర్ జనరేషన్ చేపట్టి త్వరలో గ్రిడ్‌కు అనుసంధానం చేయనున్నారు. ఇటీవలే యాదాద్రి విద్యుత్ ఉత్పత్తి కేంద్రానికి కేంద్ర పర్యావరణ శాఖ అనుమతి ఇచ్చింది. దీంతో జెన్ కో విద్యుత్ ఉత్పత్తికి సన్నాహాలు చేసింది. దీనిలో భాగంగా మొదటి విడతగా 800 మెగావాట్లను ఉత్పత్తి చేసే రెండు యూనిట్లతో 1,600 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేసింది. ఈ రెండు యూనిట్లకు సంబంధించిన యాక్సిలరీ బాయిలర్లను లైట్ అప్ చేశారు. ఆ తర్వాత రెండో విడతలో మరో 800 మెగావాట్ల మూడు యూనిట్లతో 24,00 మెగా వాట్లు ఉత్పత్తి చేయనున్నారు. మొత్తంగా యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ నుంచి 4,000 మెగావాట్ల కెపాసిటీతో యాదాద్రి పవర్ ప్లాంట్ ఏర్పాటైంది.

